RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి168 పేజీలు 04 బుధవారం03డిసెంబర్2025



# పవన్ సినిమాలు ఆడనివ్వం

## పవన్ కల్యాణ్ వెంటనే క్షమాపణ చెప్పాలి

**మన సాక్షి గొంతుక డెస్క్** పవన్ క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ ఒక్క సినిమా కూడా ఆడదంటూ వార్నింగ్ ఇచ్చారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు..పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు నన్ను బాధించాయి.. భేషరతుగా క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు మంత్రి కోమటిరెడ్డి.. తెలంగాణ ప్రజల దిష్టి కాదు.. ఆంధ్రా పాలకుల వల్ల.. తెలంగాణ ప్రజలు ఫ్లోరైడ్ విషం తాగారని ఆవేదన వ్యక్తం చేశారు.. పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పకపోతే.. ఒక్క సినిమా కూడా ఆడదు అని వార్నింగ్ ఇచ్చారు..



## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

మన సాక్షి గొంతుక డెస్క్ కూటమి ప్రభుత్వంపై మాజీమంత్రి విడదల రజిని విమర్శలు చేశారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని ఆమెఆరోపించారు.వైసీపీ నేతలపై లేనిపోని కేసులు పెట్టడమేరెడ్‌బుక్‌రాజ్యాం గమనిమండిపడ్డారు.

## మెట్రోస్టేషన్లలో

# ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలు

**మన సాక్షి గొంతుక డెస్క్** ట్రాన్స్‌జెండర్లకు చేయూతనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మెట్రోస్టేషన్లలో కూడా పనిచేసేందుకు అవకాశం కల్పించింది. మేరకు ఎంపిక చేసిన స్టేషన్లలో 20 మంది సిబ్బంది సోమవారం విధుల్లో చేరారు. రోజూ సుమారు 5 లక్షల మంది వరకు మెట్రోలో ప్రయాణిస్తున్నారు. మొత్తం ప్రయాణికుల్లో మహిళలు సుమారు 30 శాతం మంది ఉంటున్నారు.రోజూ సుమారు 5 లక్షల మంది వరకు మెట్రోలో ప్రయాణిస్తున్నారు. మొత్తం ప్రయాణికుల్లో మహిళలు సుమారు 30 శాతం మంది ఉంటున్నారు.



# కేసులకు భయపడేది లేదు

**మన సాక్షి గొంతుక డెస్క్** కేసులతో కాంగ్రెస్ నాయకులను భయపెట్టలేరని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో తమ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై కేసులు పెట్టారని, వాటిని ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.సోనియా, రాహుల్ గాంధీలను రాజకీయంగా ఎదుర్కోలేకనే నేషనల్ హెరాల్డ్ కేసుతో రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రైవేటు సంస్థల్లో పనిచేసే వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవు. అందుకే మూతబడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి మంచి చేయాలనే ఆనాడు తమ పార్టీ నాయకులు ఆర్థిక సహాయం అందించారని అన్నారు రేవంత్ రెడ్డి. మూతబడిన పత్రికను పునరుద్దరించాలనే కాంగ్రెస్ పార్టీ భావించిందని వివరించారు."కాంగ్రెస్ పార్టీకి కూడా ఒక పత్రిక ఉండాలని భావించారు. అందుకోసం నేషనల్ హెరాల్డ్ పత్రికను పునరుద్దరించే ప్రక్రియ చేపట్టారు. అందులో భాగంగానే బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌గా కొందరు కాంగ్రెస్ నేతలను తీసుకున్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబం గాంధీ కుటుంబం" అని రేవంత్ వ్యాఖ్యానించారు.






# డీసీసీ అధ్యక్షులకు 6 నెలలే గడువు

**మన సాక్షి గొంతుక డెస్క్** జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు రేవంత్ రెడ్డి ఆరు నెలల గడువు ఇచ్చారు. ఈ లోపు మంచి పనితీరు చూపించకపోతే ప్రత్యామ్నాయంగా మరో నేతను చూసుకుంటానని ముఖం మీదనే చెప్పారు.గుజరాత్ లో అయితే డీసీసీ అధ్యక్షులకు మూడు నెలల గడువు ఇచ్చామని తెలంగాణలో ఆరు నెలలు ఇస్తున్నాం కాబట్టి.. తేడా చూపించి పార్టీని బలోపేతం చేయాలన్నారు.

# ప్రతిపక్ష నేతగా రాహుల్ ఫెయిల్

మన సాక్షి గొంతుక డెస్క్ జాతీయస్థాయిలో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైందని, బీజేపీకి ప్రత్యామ్నాయంగా ఎజెండా, మోడల్‌ను దేశానికి అందించడంలో ఆ పార్టీ ఫెయిల్ అయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ అతిపెద్ద బలంగా మారారని ఎద్దేవాచేశారు. నెహ్రూ, ఇందిరా గాంధీ తర్వాత దేశంలో కాంగ్రెస్ సాధించిందేమీ లేదని, మరోవైపు రాహుల్ గాంధీకి దేశ భవిష్యత్తుపై దీర్ఘకాల విజన్ లేదని ధ్వజమెత్తారు.








# బీసీ నేతకు ఘన నివాళి...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక డిసెంబర్ 2 హైదరాబాద్ నేరేడుచర్ల మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు సోదరుడైన బీసీ నేత ఆకారపు జానకి రాములు అనారోగ్యంతో మృతి చెందగా బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు మంగళవారం నాడు జానకి రాములు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసిన అనంతరం బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో జరిగిన అన్ని బీసీ ఉద్యమాలలో జానకి రాములు ఎంతో బాధ్యతగా ముందుండి నడిచేవాడని, బీసీల హక్కులు అయిన రిజర్వేషన్ కొరకు విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో బీసీల అభ్యున్నతి కొరకు సమావేశంలో పాల్గొని ఎంతో విలువైన సలహాలు ఇచ్చే వాడని, బీసీలకు ఎప్పటికైనా రాజ్యాధికారం సిద్ధిస్తుందని ఆశతో జీవించాడని, సమీప భవిష్యత్తులో బీసీలు రాజ్యాధికారం వచ్చే ఈ తరుణంలో ఆయన భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. బీసీలను రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఉన్నత స్థాయిలోకి తీసుకెళ్లేందుకు బీసీ ఉద్యమాన్ని ముందుకు నడిపించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క బీసీ ఉద్యమించాలని ఆయన కోరారు.జానకి రాములు కు నివాళులర్పించిన వారిలో నేరేడుచర్ల మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, గోరుగంతం శ్రీను గోపిశెట్టి సతీష్ చిలకరాజు జానయ్య నన్నెపంగ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకెనపల్లి గ్రామ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేసిన శ్రీమతి శ్రీ గాదె స్రవంతిసుధాకర్ దంపతులు



మన సాక్షి గొంతుక రామగుండం అంతర్గామ.మండలం. ఆకెన పల్లి.గ్రామ ప్రజలంతా మద్దతుగా భారీ ర్యాలీ, ప్రజా సంక్షేమాన్ని కోరుకునే వ్యక్తి గాదె స్రవంతి-సుధాకర్భారీ మెజారిటీతో గెలిపించుకుంటాయి ఆకెనప ల్లి గ్రామ ప్రజానికం ఆకెనపల్లి గ్రామం అంతర్గాం మండలం-రామగుండం శాసనసభ్యులు మాన్యశ్రీ మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ మనాలి ఠాకూర్ దంపతుల ఆశీర్వాచనాలతో ఎమ్మెల్యే ప్రియ శిష్యుడు గత కొంతకాలంగా సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల అభిమానాన్ని చూరగొని ఎన్నో సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపుతూ గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ స్వచ్ఛందంగా తరలివచ్చిన జన సందోహం నడుమ అంతర్గాం మండలంలోని ఆకెనపల్లి గ్రామ సర్పంచ్ గా శ్రీమతి శ్రీ గాదె స్రవంతి సుధాకర్ నామినేషన్ దాఖలు చేయడం జరిగినది అనంతరం గాదె స్రవంతి సుధాకర్ మాట్లాడుతూ ప్రజా బలంతోనే నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని గ్రామ ప్రజలంతా నా కుటుంబ సభ్యులని వారితో పాటే నేనని గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని ప్రజా సంక్షేమం కోసం పాటుపడతానని ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తక్షణమే స్పందిస్తానని భారీ మెజారిటీతో గెలిపించాలని నన్ను ఆశీర్వదించడని ఈ సందర్భంగా ప్రజలను కోరడం జరిగినది. గ్రామ ప్రజానీకం మాట్లాడుతూ గాదె స్రవంతి-సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని సంక్షేమ కార్యక్రమాలు నిస్సహాయులకు అందుతున్నాయని ప్రజా సమస్యలు గుర్తెరిగిన గాదె స్రవంతి -సుధాకర్ సరైన అభ్యర్థి అని మేమంతా పూర్తిస్థాయిలో విశ్వసిస్తున్నామని ఇలాంటి నాయకులే మా గ్రామానికి కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తేదీ:-14-12-2025 వ రోజున జరిగే సర్పంచి ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని సందర్భంగా మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులతో పాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపికైన జగన్

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 02, (మనసాక్షి గొంతుక):స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ కేంద్ర జంట పట్టణం శివునిపల్లి జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థి అజ్మీర జగన్ రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపికైనట్లు ఇంచార్జీ హెచ్ఎం కె ప్రవీణ్ కుమార్ ఒకప్రకటనలో తెలిపారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో అజ్మీర జగన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. సైన్స్ గైడ్ టీచర్లు ఎం యాదగిరి, టి శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఆటోమేటిక్ కార్ పార్కింగ్ ఎగ్జిబిషన్ ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని అన్నారు. ఈ సందర్భంగా జగన్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనికాంత్, లక్ష్మీప్రసాద్, ఎం వసంత కుమారి, కృష్ణవేణి, ఫకీర్ దాస్, జి రవి, రాధాకృష్ణ, సర్వర్ భాషా, శ్రీదేవి, సురేఖ, ఉమారాణి, శర్మ, నళిని బాయ్, రజని, కె రవి తదితరులు పాల్గొన్నారు




# పార్లమెంట్ సమావేశాల్లో ప్రజా సమస్యలపై ఆందోళనలు పెద్దపల్లి ఎయిర్‌పోర్ట్‌పై కేంద్రంపై ఒత్తిడి పెంచుతున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ

పెద్దపల్లి జిల్లా మన సాక్షి గొంతుక రామగుండం నియోజకవర్గం.న్యూ ఢిల్లీలో జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రజా సమస్యలను బలంగా లేవనెత్తుతూ వరుసగా ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్.ఐ.ఆర్ వంటి ప్రజలకు సంబంధించిన కీలక అంశంపై నిరంతరం ఆందోళనలు చేపడుతున్నామని ఎంపీ చెప్పారు.అపోజిషన్ పార్టీలకు మాట్లాడే అవకాశాన్ని నిరోధించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఎంపీ వంశీకృష్ణ విమర్శించారు. "పార్లమెంట్‌లో మా సమస్యలు, ప్రజల సమస్యలుముఖ్యంగా కామన్ మ్యాన్ సమస్యలను ప్రస్తావించడానికి కూడా మాకు పూర్తి అవకాశం ఇవ్వడం లేదు. మా లీడర్ ఆఫ్ అపోజిషన్ రాహుల్ గాంధీ గారు, దాదాపు 60 కోట్ల ప్రజలను ప్రతినిధ్యం వహిస్తున్నారు. అయినప్పటికీ అపోజిషన్ వాయిస్‌ను అణచివేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి" అని పేర్కొన్నారు.పెద్దపల్లి ప్రజల ప్రధాన డిమాండ్ అయిన కొత్త ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుపై కేంద్రంపై ఒత్తిడి కొనసాగిస్తున్నామని ఎంపీ తెలిపారు. సివిల్ ఏవియేషన్ మంత్రి రామ్మోహన్ నాయుడు గారిని పలుమార్లు కలిసి, పెద్దపల్లి ఎయిర్‌పోర్ట్‌కు ఆమోదం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు వెల్లడించారు.ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టుకు అవసరమైన ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ కోసం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రూ. 50 లక్షలు కేంద్రానికి పంపిందని ఎంపీ గుర్తుచేశారు. "రేపో, ఎల్లుండో ఫీజిబిలిటీ స్టడీ పూర్తవటం ద్వారా పెద్దపల్లి ఎయిర్‌పోర్ట్‌కు ముందడుగు పడే అవకాశం ఉంది. ఇది జిల్లాకు పెద్దగా అభివృద్ధిని తీసుకువస్తుంది" అని ఎంపీ వంశీకృష్ణ అన్నారు.ఎంపీ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, "మీ నమ్మకానికి ఎల్లప్పుడూ నిలబడతాను. ప్రజల కోసం మా పోరాటం మరింత బలంగా కొనసాగుతుంది" అని చెప్పారు.



# పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై మండిపడ్డ తెలంగాణ మంత్రులు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక డిసెంబర్ 2 హైదరాబాద్ కోనసీమకు దిష్టి తగిలిందంటూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పొన్నం ప్రభాకర్ తో పాటు బిఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యల వెనుక ఉద్దేశం ఏదైనా కాస్త ఆలోచించి మాట్లాడి ఉండాల్సిందని అలా మాట్లాడడం పై తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టడం అవుతుందని వారన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మేము తుఫాను లో మునుగుతుంటే ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఎప్పుడు తప్పు పట్టలేదని ఆయన అన్నారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ సోదర బావతో మెలిగే రాష్ట్రాలని తెలంగాణ తుఫాన్ లో మునుగుతుంటే మేము ప్రకృతిని విపత్తు అనుకున్నాం ఆంధ్రప్రదేశ్ ప్రజలు తప్పు పట్టలేదని అక్కడెక్కడో చెట్లు ఎండితే మా దిష్టి తగిలింది అంటే అది తెలంగాణ ప్రజలకు అవమానకరమని ఆయన అన్నారు.రెండు రాష్ట్రాల మధ్య వైశ్యామ్యాలు కలిగేల పవన్ కళ్యాణ్ మాట్లాడడం దురదృష్టకరమని దీనిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించాలని ఆయన కోరారు. వెంటనే పవన్ కళ్యాణ్ తన వ్యాఖ్యలపై తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రులు డిమాండ్ చేశారు.




# జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో తాగిన మత్తులోయువతి హంగామా

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక డిసెంబర్ 2 హైదరాబాద్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం అర్ధరాత్రి మద్యం మత్తులో ఓ యువతి నానా హంగామా చేసింది. రోడ్డుపై వెళ్లే వాహనదారులు పాదాచారులను కొడుతూ దుర్భాషలాడుతూ నానా హంగామ సృష్టించింది. వాహనదారులు స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న జీడిమెట్ల పోలీసులు ఆ యువతని ఎంత సముదాయించినా వినకపోగా పోలీసులపై కూడా దురుసుగా ప్రవర్తించింది. అతిగా మద్యం సేవించి ఉండడంతో పోలీసులు చికిత్స నిమిత్తం 108 లో ఆసుపత్రికి తరలించారు. పోలీసుల విచారణలో గాజులరామారం ప్రాంతానికి చెందిన ఇందు 30 గా గుర్తించినట్లు ఆమె స్వస్థలం విజయవాడకు చెందిన యువతిగా విచారణలో తేలిందని పోలీసులు తెలియజేశారు.



# విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడం అభినందనీయం మెదక్‌జిల్లావిద్యాధికారికే.విజయ



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి చేగుంట మండలంలోని సీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందాయిపేటలో చావలి లక్ష్మి సుబ్రహ్మణ్యం ఫౌండేషన్ వారు అందించిన ఉపకార వేతనాలను మెదక్ జిల్లా విద్యాధికారి శ్రీమతి కె. విజయలక్ష్మి చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీనివాస్ సహకారంతో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు(51విద్యార్థులు) లభించిన ?43,350/ రూపాయలను చెక్కుల రూపంలో అందజేయడం విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడం చాలా అభినందనీయమని, విద్యార్థులు కూడా బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని, పదవ తరగతిలో కూడా మంచి మార్కులు సాధించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు విఠల్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి గారు, జిల్లా తపస్ ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్,నర్సింలు, సలీం,వీణ,రాములు, గిరిధర్,స్వప్న, శ్రీనివాస్,బంగారయ్య,సౌజన్య,దామోదర్ యాదగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# 108 సర్వీస్ లో పనిచేస్తున్న ఈఎంటి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కు శిక్షణ తరగతులు :

సత్తుపల్లి డిసెంబర్ 2 మన సాక్షి న్యూస్ :

జిల్లా ల లో 108 సర్వీస్ లో పనిచేస్తున్న, ఈ యం టీ. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ అందరికీ ఆరు నెలలకు ఒకసారి జరిగే శిక్షణ తరగతులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్నాయి. అశ్వరావుపేట నుండి, ఈ యం టీ,గడ్డం దీప్తి చంద్రుగొండ నుండి ఈ యం టీ, దుర్గాభవాని మేడం దమ్మపేట నుండి, ఈ యం టీ సాకిరీ. రమేష్ సత్తుపల్లి నుండి, ఈ యం టీ, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ. అన్నపురెడ్డిపల్లి నుండి ఈ యం టీ,కళాధర్ రావు.పైలట్ పి రాజా వేంసూర్ నుండి పైలట్ కోంద్రు రవి. పెనుబల్లి నుండి పైలట్ షేక్ సైదా, కల్లూరు నుండి పైలెట్ కటారి ప్రభాకర్ రావు , ఈ యం టీ, పింగుల కృష్ణయ్య శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు.



# ఆధారాలు లేని ఆరోపణలు చేయడంలో హరీష్ రావు దిట్ట ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, డిసెంబర్ 02, (మనసాక్షి గొంతుక):

ఆధారాలు లేని ఆరోపణలు చేయడంలో మాజీ మంత్రి హరీష్ రావు దిట్ట అని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట గ్రామంలో చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావుతో కలసి కడియం శ్రీహరి మాట్లాడుతూ వందల ఎకరాల భూములు, వందల కోట్ల ఫాంహౌస్ లు ఉన్నాయని కావాలనే వరంగల్ సూపర్ స్పెషాలిటీ అంచనాలను 1100 కోట్ల నుండి 1700 కోట్లకు పెంచారని కవిత చేస్తున్న ఆరోపణలకు హరీష్ రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కవిత ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు అందరూ ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వానికి బిసిలకు రిజర్వేషన్లు కల్పించడం ఇష్టం లేదని విమర్శించారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి బిసి రిజర్వేషన్ల బిల్లును కేంద్రానికి పంపిస్తే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోధించి 9వ షెడ్యూల్ లో చేర్చితేనే బిసి రిజర్వేషన్ల అమలు సాధ్యమని తెలిపారు. కాంగ్రెస్ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం నిర్వహించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే గ్రామాల అభివృద్ధి కుంటు పడుతుందని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే గ్రామ అభివృద్ధి సాధ్యం అవుతుందని వెల్లడించారు. అభివృద్ధిలో ఇప్పుడిప్పుడే ముందడుగు వేస్తున్న నియోజకవర్గానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు నరసింహా రెడ్డి, డాక్టర్ పేరాల సుధాకర్, రత్నాకర్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు విద్య వైద్య రాజకీయ సాంకేతిక రంగాలలో ప్రగతి సాధించాలి

### రిటైర్డ్ జిహెచ్ఎం పోచం బావి మహేందర్



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ సందర్భంగా రిటైర్డ్ జిహెచ్ఎం పోచం బావి మహేందర్ బుధవారం దివ్యాంగులకు, రాష్ట్రంలోని, దేశంలోని, అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పోచం బావి మహేందర్ మాట్లాడుతూ భవిష్యత్తు లో వికలాంగులు ఆర్థిక, సాంఘిక, రాజకీయ, విద్య ,వైద్య, శాస్త్ర, సాంకేతిక రంగాలలో ప్రగతి సాధించాలని కోరారు. ప్రపంచంలో ఎందరో మేధావులు దివ్యాంగ సమాజంలో నుండే అవతరించారని గుర్తు చేశారు. స్టీఫెన్ హాకింగ్ ఖగోళ శాస్త్రం, హెలెన్ కెల్లర్ రచయిత్రి, సుధా చంద్రన్ నాట్య మయూరి, నేటి ఐఏఎస్ అకాడమీ సృష్టికర్త బాల లత, ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు.

## ప్రశాంతంగా ముగిసిన రెండో విడత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ: మోకిల సీఐ వీరబాబు గౌడ్




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: రాజేష్ గౌడ్ గండేటి: రెండో విడత సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని శంకర్‌పల్లి మండల మోకిల సీఐ వీరబాబు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నామినేషన్, పోలింగ్ కేంద్రాలు అక్కడ ఉన్న సౌకర్యాలను మూడు రోజుల నుండి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల నియమావళి సూచనలు ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియ నుంచి పోలింగ్ ఫలితాలు ముగిసేంతవరకు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఓటర్లు ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలలో సీపీఎం పోటీ:



సత్తుపల్లి డిసెంబర్ 2, మన సాక్షి న్యూస్: వేంసూర్ మండల పరిధిలోని మర్లపాడు,వేంసూరు గ్రామాలలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో సీపీఎం పోటీ చేస్తుందని సీపీఎం మండల కమిటీ సభ్యులుమల్లూరు చంద్రశేఖర్ తెలిపారు.మంగళవారం జరిగిన ఆయా గ్రామాల సీపీఎం శాఖల సమావేశాలలో పాల్గొన్న మల్లూరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా రాజీలేని పోరాటం చేసేది సీపీఎం అనుబంధ సంఘాలేనని ప్రజలు గుర్తించాలని కోరారు. ఈ సమావేశాలలో:డంకర శ్రీను,మోరంపూడి వెంకటేశ్వరరావు,సాధుశరత్‌బాబు,బొందలయాకోబు,మల్లూరువెంకటేశ్వ రీ,రాణిరుద్రమ్మదేవి,బూరుగు శ్రీదేవి,బంక ఏసు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచే నామినేషన్ల స్వీకరణ యాచారం ఎంపీడీవో రాధా రాణి

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో మూడవ విడత కింద నేటి నుంచే నామినేషన్లు స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఎంపీడీవోరాధారాణి తెలిపారు. మండలంలో 24 గ్రామపంచాయతీ సర్పంచ్, 232 వార్డు సభ్యుల ఎన్నికలకు 10 క్లస్టర్ల ద్వారా నామినేషన్ స్వీకరిస్తారని తెలిపారు. నామినేషన్ స్వీకరించేందుకు రిటర్నింగ్ అసిస్టెంట్ యాక్టర్ అధికారులను కేటాయిస్తామని తెలిపారు. ఇప్పటికే నామినేషన్ల మెటీరియల్ ఆయా గ్రామాలకు తరలించామని అన్నారు.



## సిద్దారం,సర్పంచ్ అభ్యర్థిగా పోటీకి సిద్ధం, తోటకూరి లక్ష్మణరావు:



**సత్తుపల్లి డిసెంబర్ 2, మన సాక్షి న్యూస్** :సత్తుపల్లి మండల సిద్ధారం గ్రామపంచాయతీ, చెందిన తోటకూర లక్ష్మణరావు నామినేషన్ వేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ సందర్భంగా, లక్ష్మణరావు మాట్లాడుతూ: స్థానిక సంస్థ ఎన్నికల్లో, విడుదల కావడంతో,సిద్ధారం గ్రామపంచాయతీ,"ఎస్టీ "రిజర్వ్ అయినది ఈ సందర్భంగా, గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో ప్రకటించడంతో గ్రామానికి సేవలు అందించడానికి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. గ్రామ ప్రజలు ఆలోచించాలని సూచించారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, మరుగుదొడ్లు, త్రాగునీరు, విశాలమైన క్రీడ ప్రాంగణాల కోసం కృషి చేస్తాను అన్నారు . గ్రామంలో ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి నెరవేరుస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, లక్ష్మణరావు విజ్ఞప్తి చేశారు.

## డా. బైరి నరేష్ అరెస్ట్ చేయడం సరైంది కాదు...

### బైరి నరేష్ అరెస్టుపై నిరసన వ్యక్తం చేసిన ప్రజా సంఘాలు...



**మన సాక్షి గొంతుక /తొర్రూర్ డిసెంబర్ 2.**మూఢనమ్మకాల నిర్మూలన సంఘం స్థాపించి ప్రజలను చైతన్య పరుస్తున్నా డా. బైరి నరేష్నవంబర్ 30 ఆదివారం రోజున జోగులాంబ గద్వాల జిల్లాలో ఒక పెళ్లి కార్యక్రమంలో పాల్గొనడం కోసం వెళితే గద్వాల్ జిల్లా పోలీసులు ఆయన్ని అక్రమంగా అరెస్టు చేయడం సరైనది కాదని ప్రజాసంఘాల నాయకులు మంగళ పెళ్లి శ్రీకాంత్ హెచ్చరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. బైరి నరేష్ ఒక శుభకార్య కార్యక్రమంలో పాల్గొనటానికి వెళ్లగా పోలీసులు అడ్డుకోవడం జరిగింది. అదేవిధంగా ఆయన్ని కలవడానికి వచ్చిన వారిని కూడా కలవకుండా చేసారు.ఎటువంటి నోటీసు ఇవ్వకుండా, సరైన కారణాలు చూపించకుండా బలవంతంగా పోలీసు వాహనంలో ఎక్కించి రోజంతా పోలీస్ వాహనం లోనే తిప్పారు. జిల్లాలో ఎటువంటి కార్యక్రమాలలో పాల్గొన కూడదు అని నిర్బంధించారు.వివిధ రంగాల్లో అనుభవం గల విద్యావంతులను, సామాజిక కార్యకర్తలను, వివిధ ప్రజా సంఘాలను గద్వాల్ జిల్లాకు రాకుండా అడ్డుకోవడం అభివృద్ధిని అడ్డుకోవడం అవుతుంది. ప్రజలను చైతన్యం చేసేవారికి రక్షణ కల్పించడం మానేసి అరెస్ట్ చేయడం సరైంది కాదు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు, బైరి నరేష్ ను బేషరతు గా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.




## రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేసిన కంచనపల్లి నవీన్

**చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి డిసెంబర్ 2**చేగుంట మండలం స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రుక్మాపూర్ గ్రామం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి చేగుంటలో మహంకాళి అమ్మవారి దగ్గర ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాన్ని దాఖలు చేసిన నవీన్, వారు మాట్లాడుతూ రుక్మాపూర్ గ్రామాని అభివృద్ధి పథంలో మరింతగా అభివృద్ధి చేసి మండలంలోనె నెంబర్ వన్ పంచాయితీ గా తీర్చిదిద్దటమే తమ కర్తవ్యమన్నారు. గ్రామ అభివృద్ధికి విశ్వాస సేవలు అందిస్తానని, గ్రామంలో ఉన్న సమస్యలను అతి తొందరలోనే తీరుస్తానని, ప్రజలకు హామీ ఇచ్చారు గ్రామ ప్రజలు యువకులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




## అయ్యప్ప టెంపుల్ బిక్షకు వస్తువులు అందజేత

మన సాక్షి గొంతుక గోదావరిఖని ఫెర్టిలైజర్ సిటీగోదావరిఖని కి చెందిన మల్లిఖార్జున ఏజెన్సీస్ వ్యాపారి మాదని కల్పన -రాజు భక్తి భావం తో కుటుంబ సమేతంగా ఆర్. ఎఫ్. సి. ఎల్. శ్రీ అయ్యప్ప దేవాలయం లో జరుగుతున్న నిత్య అన్నదానం (భిక్షకు) కు నిత్యావసర వస్తువులు నలభై లీటర్ల వంట నూనె, పసుపు, ప్రసాదం తయారీకి అటుకులు, బెల్లం, హారతి, కర్పూరం మొదలైన వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షులు బయ్యాపు. ప్రభంజన్ రెడ్డి వారికి స్వామి శరణం తెలిపి కమిటీ సభ్యులందరితో వారికి శాలువాతో ఆత్మీయ సత్కారం చేసారు. ఆలయం అర్చకులు, మురళీధర్ శర్మ . పూజారి.కర్నే అశోక్ శర్మ.గురు స్వామి ఆడెపు లక్ష్మి నారాయణ లు వారికి అయ్యప్ప ఆశీర్వాద వచనాలు పలికి వారికి కృతజ్ఞతలు తెలిపారు. జనవరి -14 -2026 వరకు జరిగే అయ్యప్ప బిక్షకు సహకరించే వారు శ్రీ అయ్యప్ప దేవాలయం కమిటీ సభ్యులకు.అధ్యక్షులు బయ్యాపు. ప్రభంజన్ రెడ్డి సంప్రదించిగలరని వారు కోరారు.



### కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో

## అయ్యప్ప మహా పడిపూజ


మన సాక్షి గొంతుక ప్రతినిధి తుర్కయంజాల్: రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని వైయస్సార్ నగర్ కాలనీలో కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో అయ్యప్ప గురుస్వాముల సమక్షంలో మంగళవారం అయ్యప్ప మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. భక్తిశ్రద్ధలతో వందలాది అయ్యప్ప స్వాముల తో అయ్యప్ప భక్తి గీతాలతో కెఎంఎస్ కన్వెన్షన్ హాల్ లో మారు మోగింది. అయ్యప్ప మహా పడిపూజ లో అయ్యప్ప స్వాములు, మహిళలు, పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.తదనంతరం కెఎమ్ఎస్ కన్వెన్షన్, రిసార్ట్ ప్రారంభానికి, మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి, జెక్కిడి శివ చరణ్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ ను సందర్శించిన సిఎండి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ జిల్లా పెంబర్తి లో గ్రేట్ వే సబ్స్టేషన్ ను ఎన్పిడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి గురువారం సందర్శించారు.నిరంతర విద్యుత్ సరఫరా గూర్చి అడిగారు.వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా అందించాలని సూచనలు చేశారు.అలాగే వ్యవసాయ కలెక్షన్లకు సంబంధించి నూతనంగా తీసుకున్నటువంటి కలెక్షన్లు సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఇంజనీర్ సంపత్ రెడ్డి,డివిజనల్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ రెడ్డి,ప్రొటెక్షన్ ఏఇ విజయ్ కుమార్, టెక్నికల్ డిఈ గణేష్,ఏడిఇ వేణుగోపాల్,ఆపరేషన్ ఏఈ పెంబర్తి సెక్షన్ కనకయ్య మరియు లైన్ ఇన్స్పెక్టర్స్ రవీంద్ర చారి,అశోక్ బాబు,లైన్ మెన్స్ జయరాజు,రాం దాన్,మహేందర్,అసిస్టెంట్ లైన్మెన్ ఆనంద్,నరేష్,ఆపరేటర్ రాగుల రమేష్,కట్టర్లు కమలాకర్,భాస్కర్, సర్దార్ పాల్గొన్నారు.

# చేర్యాల పర్యటనలో పల్లా రాజేశ్వర్ రెడ్డి



మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (03 నవంబర్ 2025): సిద్దిపేట జిల్లా జనగామ నియోజకవర్గ పరిధిలోని చేర్యాల పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి. జనగామ నియోజకవర్గం సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలో మంగళవారం రోజు చేర్యాల పట్టణం, చేర్యాల కొమురవెల్లి, మద్దూర్, దుల్మిట్ట మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల పాటు కేసిఆర్ వెంట ఉండే అదృష్టం నాకు లభించింది. ఉదయం నుంచి రాత్రి వరకు ఆయన ఒక్క క్షణం కూడా తన కోసం ఆలోచించరు. రాష్ట్ర ప్రజల కోసం, రైతుల కోసం మాత్రమే ఆలోచించే నాయకుడు కేసిఆర్. నిజాయితీ, నిబద్ధత గల స్ఫూర్తిదాయక నాయకుడు ఆయన." అని అన్నారు. కేసిఆర్ చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు గుర్తు చేసిన ఎమ్మెల్యే పల్లా. 200 రూపాయల పింఛన్‌ను 2000 రూపాయలకు పెంచిన ఘనత కేసిఆర్ గారిది. పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాల కోసం కల్యాణ లక్ష్మి షాదీ ముభారక్ కింద 1,00,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. రైతుల పెట్టుబడి భారం తగ్గించేందుకు సంవత్సరానికి 10,000 రూపాయలు పెట్టుబడి సాయం ఇచ్చిన పథకం రైతు బంధు కేసిఆర్ సృష్టి. ఒక్క గుంట భూమి ఉన్న రైతు కూడా మరణించినప్పుడు కుటుంబం ఇబ్బంది పడకూడదని 5 లక్షల రూపాయలు రైతు బీమా అందించిన నాయకుడు కేసిఆర్ మాత్రమే. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ఘాటుగా ప్రశ్నలు ఎమ్మెల్యే పల్లా మండిపడి మాట్లాడుతూ "కాంగ్రెస్ 420 హామీలు, 6 గ్యారెంటీలు ఇస్తామన్నారు. అవి సాధ్యమవ్వాలంటే నేను ప్రజల కోసం పోరాడాలి. నేను పోరాడాలి అంటే బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఎంపిటిసి లు, నాయకులు నా వెనుక నిలబడాలి. కాంగ్రెస్ నుంచి గెలిచిన సర్పంచ్ ఎవరూ ప్రజల కోసం పోరాడరు. గట్టిగా నిలబడే సత్తా ఉన్న నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ వారే" గ్రామాల్లో చర్చ పెట్టాలని సూచన"ప్రతి గ్రామంలో రేవంత్ రెడ్డి పాలన కేసిఆర్ పాలన మధ్య తేడా స్పష్టంగా చెప్పాలి" అని పల్లా గారు సూచించారు.కాంగ్రెస్ పాలనపై నేరుగా ప్రశ్నలు ఎమ్మెల్యే పల్లా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హామీలపై ప్రశ్నల వర్షం కురిపించారు "అధికారంలోకి వచ్చాక తట్టెడు మట్టి పోశారా? జానెడు రోడ్డు వేశారా? ఒక్క పని చూపండి." "రైతు బంధును 10,000 నుండి 12,000 చేస్తామన్నారు చేశారు?" "కల్యాణ లక్ష్మి 1 లక్షతో పాటు తులం బంగారం ఇస్తామన్నారు. ఇస్తున్నారా?" "ఒక్క ఇంట్లో ఇద్దరు వృద్ధులకు ఇద్దరికీ పింఛన్ ఇస్తామన్నారు. ఇచ్చారా?" "2 వేల పింఛన్ 4 వేలు చేస్తామన్నారు ఎ చేశారా?" "మహిళలకు మహిళా భృతి ఇస్తామన్నారు ఎ ఇస్తున్నారా?" "ఈ మోసపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలంటే ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచులు గెలవాలి." అని పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. "ఆరోగ్య జనగామ %-% నా లక్ష్యం" అని ఎమ్మెల్యే పల్లా ప్రజలకు తెలిపారు. నా నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం నా లక్ష్యం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గత రెండు సంవత్సరాలుగా నా నీలిమ హాస్పిటల్‌లో ప్రజలందరికీ పూర్తిగా ఉచిత వైద్యం అందిస్తున్నాను. మరో మూడు సంవత్సరాలు కూడా ఇదే విధంగా కొనసాగిస్తాను.బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలుఅనంతరం చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దుల్మిట్ట మండలాల పలు గ్రామాల నుండి కాంగ్రెస్, భాజపా పార్టీలకు చెందిన పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వారికి కండువా కప్పి ఆహ్వానం పలికారు.

# మాటేడు గ్రామంలో కాంగ్రెస్‌కు భారీ షాక్...



మన సాక్షి గొంతుక / తొర్రూర్ డిసెంబర్ 2.తొర్రూరు మండలం మాటేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. స్థానిక సంస్థల ఎన్నికల వేళ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు సహా వందకు పైగా కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సముద్రాల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ దీకొండ కవిత బిక్షపతి గార్ల ఆధ్వర్యంలో మాటేడు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన నాగబోయిన సునీల్ యాదవ్, గ్రామ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహంకాల పుష్పనాదం, మహంకాల రమేష్, శివరాత్రి అక్కయ్య, చిన్నబోయిన పరశు రాములు, బొల్లం పరుశురాములు, గార సుదర్శన్, నాగబోయిన సంపత్, నాగబోయిన సతీష్, వల్లపు వెంకన్న, వల్లపు కుమార్, సూర ఉపేందర్, డికొండ సుధాకర్, వల్లపు సాయిలు, బొల్లం మల్లయ్య, బొల్లం అజయ్, బొల్లం ఉమేష్, గద్దల శేఖర్, తదితర కాంగ్రెస్ నాయకులకు స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ..ప్రస్తుతం జరుగుతున్న సర్వేలు అన్నీ బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో 90% స్థానాలు బీఆర్ఎస్ గెలుస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు,కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన ఆయన,ఇందిరా మహిళా శక్తి చీరల పేరుతో మహిళల ఐకేపీ ఖాతాల నుండి డబ్బులు తీసుకుని 1200 రూపాయల చీరలు పంచుతూ ప్రజలను మోసం చేస్తోంది అని అన్నారు,యాసంగి నుండి ఇప్పటివరకు రైతులకు బోనస్ ఇవ్వలేదు.రైతులు రెండు పంటలకు బోనస్ లేకుండానే నార్లు వేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది,తొర్రూరులో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులు కేటాయించినప్పటికీ, స్థానిక ఎమ్మెల్యే పనులు ప్రారంభించలేకపోయింది అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండలాధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ ఎంపీపీ తూర్పాటి అంజయ్య, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి నల్లమాస ప్రమోద్ కుమార్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కొన్నే సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థిగా విద్యావంతురాలు

# పసుల మేఘమాల నామినేషన్



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంలోని, కొన్నే గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి విద్యావంతురాలు పసుల మేఘమాల రాముల అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. జనగామ డిసిసి అధ్యక్షులు లకావత్ ధన్వాంతి, ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ,రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి గ్రామ కార్యకర్తల ప్రజల నిర్ణయం మేరకు విద్యావంతురాలు పసుల మేఘమాల రాములు ను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించారు. ప్రజల అభివృద్ధి, గ్రామ ప్రగతి లక్ష్యంగా ముందుకు సాగేందుకు సిద్ధమయ్యానని ఆమె తెలిపారు.గ్రామంలో పలు సమస్యలపై తనకున్న అవగాహనతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. పరిశుభ్రత%-%పచ్చదనం, తాగునీటి సమస్యల పరిష్కారం, వృద్ధులకు,మహిళలకు, నిరుపేద కుటుంబాలకు, ప్రభుత్వ పథకాల సద్వినియోగం వంటి అంశాలు తన ప్రాధాన్య కర్తవ్యాలుగా పేర్కొన్నారు.సామాజిక సేవే తమ కుటుంబ పునాది అని, అదే ఆత్మీయతతో గ్రామ ప్రజలు నమ్మకం ఉంచితే మరింత సేవ చేసే అవకాశం దక్కుతుందని పసుల మేఘమాల రాములు నమ్మకం వ్యక్తం చేశారు. గ్రామంలోని స్థానికులు ఆమె అభ్యర్థిత్వాన్ని స్వాగతించడంతో ఎన్నికల వేడి మరింత పెరిగింది.



### శంకర్‌పల్లిలో 24 సర్పంచ్ స్థానాలకు 119

## 210 వార్డులకు 542

# నామినేషన్ల పర్వం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి) రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల కోసం చివరి రోజు మంగళవారం శంకర్‌పల్లి మండల పరిధిలో నామినేషన్ల పర్వం కొనసాగిందని ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విలేకరులతో మాట్లాడుతూ 8 క్లస్టర్లలో 24 సర్పంచ్ స్థానాలకు 119, 210 వార్డు స్థానాలకు 542 నామినేషన్లు దాఖలు అయ్యాయని చెప్పారు. డిసెంబర్ 3న నామినేషన్ల పరిశీలన, 6 న ఉపసంహరణ, 14వ తేదీ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు.



# గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం..

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి ప్రజల కష్టాలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తామని నారాయణపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి పొన్నాల స్రవంతి కల్లూరి అనిల్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వేషన్ల భాగంగా ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చినందున సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందని ప్రజలు ఒక్క అవకాశం కల్పిస్తే సర్పంచిగా గెలిచి గ్రామ అభివృద్ధి లక్ష్యం కృషి చేస్తామని అన్నారు. గ్రామ అభివృద్ధికి రావలసిన నిధుల కోసం ప్రభుత్వంతో పోరాడి నిధులు తీసుకువచ్చి గ్రామంలో సమస్యలు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలు వచ్చిన ఈ అవకాశాన్ని మీ ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# నామినేషన్ వేసిన చింతల వెంకటయ్య




మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే బచ్చన్నపేట గ్రామంలో అభివృద్ధిలో మార్పు తీసుకువస్తానని చింతల వెంకటయ్య అన్నారు. బచ్చన్నపేట క్లస్టర్ వద్ద నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బచ్చన్నపేట గ్రామంలో అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానని తెలియజేశారు.గ్రామంలోఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి ఏ సమస్య ఉన్న తెలుసుకుని పరిష్కరిస్తానని, అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వంతో నిధులు తీసుకువస్తానని గ్రామంలో ప్రజలకి ఏ ఆపద ఉన్న అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజాసేవ చేయడానికి ఒక్క అవకాశం కల్పించాలని మీ ఓటే నా గెలుపుకు నాంది అని గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు.